విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పేదలకు ఉచిత వైద్యం జగనన్నతోనే సాధ్యం

సురక్ష శిబిరం వద్దకు రోగులను తీసుకెళుతున్న ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి అశోక్ బాబు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పేదలకు ఉచిత వైద్యం సీఎం వైఎస్ జగనన్నతోనే సాధ్యమని ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారి యాదల అశోక్ బాబు అన్నారు. నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమంలో ఏపీ ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదల అశోక్ బాబు పాల్గొని మెడికల్ క్యాంపును పర్యవేక్షించారు. ప్రజలందరికీ ఇంటి వద్ద కార్పొరేట్ వైద్యం అందించాలన్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాన్ని వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ముందుకు తీసుకెళుతున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మెడికల్ క్యాంపుకు15 రోజులు ముందు వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశ వర్కర్లు వాలంటర్లు అనారోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరి డేటా తీసుకొని వారిని మెడికల్ క్యాంపుకు తీసుకొచ్చేలా కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక అభినందనలు డాక్టర్ యాదల అశోక్ బాబు తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీకి జన్మనిచ్చింది వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే పునర్జన్మనిచ్చింది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ప్రతి పేదవాడికి అందించారన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రి ప్రతిపాదించిన ఆరోగ్యశ్రీని మరింత ఆరోగ్యంగా ఉంచేందుకు రెండు అడుగులు ముందుకు వేసి అన్ని గ్రామ సచివాలయాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ధనవంతులకు అందించే వైద్యం సామాన్య పేద ప్రజలకు కూడా అందించాలని తపన, పట్టుదలతో ఎంత ఖర్చైనా వెనకాడకుండా ఆంధ్రరాష్ట్రంలో ఆరోగ్యశ్రీని బలోపేతం చేశారని, ఎప్పటి కప్పుడు వైద్య సిబ్బందిని నియమించుకుంటూ, వైద్యం అందించే క్రమంలో పేదవారికి ఏ లోటు ఉండకూడదని మంచి ఉద్దేశంతో సీఎం పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. సీఎం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి నవరత్నాలలో ఆరోగ్యశ్రీకి పెద్దపీటవేశారని పేదవారందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల పక్షాన నిలబడ్డారని తెలిపారు. ఆరోగ్యంధ్ర ప్రదేశంగా తీర్చిదిద్దటమే సీఎం ఏకైక లక్ష్యమని డాక్టర్ యాదాల అశోక్‌బాబు తెలియజేశారు.

పేద ప్రజల ఉన్నత భవిష్యత్తు కోసం, వారి ఉన్నత ఆరోగ్యం కోసం, ఎంత దూరమైనా పయనించే సంస్కారమంతమైన చరిత్ర సీఎం అని అన్నారు. సీఎంగా 2019 నుండి వైద్య ఆరోగ్య శాఖలో పూర్తిగా ప్రక్షాళన చేసి గతంలో ఉన్న1059 ఉన్న వ్యాధులను ఇప్పుడు 3257 వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చారన్నారు. ఆరోగ్యశ్రీలో ఇప్పటివరకు 50 లక్షల పైచిలుకమంది ఉచిత వైద్యం పొందరన్నారు. 3400 కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డని అన్నారు. వైద్య సిబ్బంది కొరత ఉండకూడదని సుమారు 53 వేల పైగా వైద్య రంగంలో పోస్టులను భర్తీ చేసి పేదల ఇంటికి సీఎం జగన్మోహన్ రెడ్డి వైద్యం తీసుకొచ్చారని డాక్టర్ యాదాల అశోక్ బాబు తెలిపారు.రాష్ట్రంలో కోటి నలభై లక్షల మంది పేదలకు ఉచితంగా వైద్యం అందించామన్నారు.

రాష్ట్రంలో 2,64, 000 మంది క్యాన్సర్ ద్వారా చికిత్స పొందారని 1800 కోట్ల రూపాయలను క్యాన్సర్ వ్యాధికి కేటాయించడం జరిగిం దని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఉండాలని 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. గుండె జబ్బులను దృష్టిలో ఉంచుకొని త్రంబో లైసెన్ ఇంజక్షన్ కూడా అందుబాటు తెచ్చారని, 53 వేల పైచిలుకు పారామెడికల్,వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. 104, 108 ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఉచితంగా వైద్యం పొంద వచ్చని తెలిపారు. జబ్బు ఏదైనా ధనవంతులతో సమా నంగా పేదవారికి కూడా ఫ్యామిలీ డాక్టర్ ఉండాలని డాక్టర్ ఏఎన్ఎం నర్సులు ఆశ వర్కర్లు ఇంటికి వచ్చి వైద్యం చేసేలా సీఎం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని,45 రోజుల పాటు పదిహేను వేల ఐదు సచివాలయాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్యంగా ఉంచడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాల కొనసాగిస్తున్నారని తెలిపారు. జబ్బు ఏదైనా సరే వెంటనే గుర్తించి టెలి మెడిసిన్ ద్వారా వైద్యం అందిం చేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏపీ ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్ డా॥ యాదల అశోక్ బాబు అన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-కనిగిరి : జాతీయస్థాయి ఖేలో ఇండియా సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు కనిగిరి మండలం కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని బి.కళ్యాణి ఎంపికైనట్లుగా ప్రధాన ఉపాధ్యాయులు సి.విజయభాస్కర్ రెడ్డి బుధవారం తెలిపారు. కళ్యాణి ఈనెల 6వ తేదీ నుంచి 8 వరకు తమిళనాడులోని క్రిష్ణగిరి జిల్లా హొసూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు భవనం కాశీ విశ్వనాథరెడ్డిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం శివన్నారాయణ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

వైయస్సార్ టీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా రమణారెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైయస్ఆర్‌టీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఎంపీపీ స్కూల్ పోలవరం ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు పర్వతం రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ప్రస్తుత పరిస్థితులలో జీపీఎస్ గురించి, జీతాలు సకాలంలో అందించే సమస్య, 2003 డీఎస్సీ వారికి, పాత పెన్షన్ అందించే విషయం, రాష్ట్ర ప్రతినిధులకు గట్టిగా తన గలాన్ని వినిపించిన వైయస్సార్ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతం రమణారెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యశ్వంత్, బాబురావు, నాగరాజు, ఉత్తమ్, అబ్దుల్లా షేక్, ఎడవల్లి శివ, శ్రీనివాసరావు, ఆవుల సునీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుమ్మడిల్లి వెంకటరావు, షేక్ కాలేషా వలి, ప్రభాకర్, ఉన్నారు.

35 సార్లు రక్తదానం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్‌రెడ్డి అనే యువకుడు 35సార్లు రక్తదానం చేసి రికార్డు సృష్టించాడు. నంద్యాల లోని కెవీఆర్ ఆసుపత్రిలో బనగానపల్లె చెందిన 13సంవత్సరాల సందీప్ అనే బాలు డికి డెంగ్యూ జ్వరం కారణంగా అత్యవసరంగా రక్తకణాలు అవసరం కావడంతో చల్లా అశోక్‌రెడ్డి నంద్యాల బ్లడ్ సెంటర్ నందు రక్తకణాలు ఇచ్చారు. ఇప్పటి వరకూ 35 సార్లు రక్తదానం, 4సార్లు రక్తకణాలు ఇచ్చానని మునుముందు కూడా రక్తదానం చేస్తానని చల్లా అశోక్ రెడ్డి చెప్పాడు. రక్తదాతలు రక్తదానం చేయాలి అనుకున్న, రక్తం అవసరమైన చల్లా.అశోక్‌రెడ్డి 9959954610 నెంబర్లు సంప్రదించాలన్నారు.

బ్యాంకు ఖాతాలపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్థానిక భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల నందు బుధవారం విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు, మరియు బ్యాంక్ యొక్క సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకుల ద్వారా విద్య రుణాల గురించి, బ్యాంకు యొక్క లోన్ల గురించి, వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బ్యాంక్ మేనేజర్ రుద్ర వర ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్, కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి అధ్యాపకులు, రవి నాయక్, కాశీ రామ్ నాయక్, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం లోని ఎరువుల దుకాణాలను సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం ఎరువుల షాప్‌లను వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీలో లైసెన్స్‌లో పొందుపరచని ఓ ఫారంలను మరియు భౌతిక నిల్వలు వత్యాసాలను గుర్తించి, శ్రీ లక్ష్మి సాయి ట్రేడర్స్ దుకాణంలో 28.530 మెట్రిక్ టన్నులు గల రూ.4,38,866, శ్రీ శేషాద్రి ట్రేడర్స్ దుకాణంలో 13.000మెట్రిక్ ఎరువు లను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు, మొత్తం :41.530 మెట్రిక్ ఎరువులు వీటి విలువ రూ.6,65,626, అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏఓ బీ సంగమేశ్వర రెడ్డి మరియు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-తాళ్లూరు : కళాశాలలో జరిగిన ఒక సంఘటనకు మనస్థాపం చెందిన మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన కళాశాల విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా బేకరీ నడుపుతూ జీవనం సాగిస్తున్న ఇతర రాష్ట్రానికి సంబంధించిన దంపతుల కుమార్తె కృష్ణాజిల్లా కానూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతోంది. గత ఆదివారం కళాశాల యాజమాన్య ప్రతినిధులకు చెందిన సెల్‌ఫోన్ కనిపించకుండా పోయింది. దీనికి కారణం తూర్పు గంగవరం గ్రామానికి చెందిన బాలికగా అను మానం వ్యక్తం చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురైన బాలిక మంగళవారం రాత్రి తన రూములో ఆత్మహత్య చేసుకుంది. బాలిక ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు సేకరించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఈ రాష్ట్రం సుభి క్షంగా ఉంటుందని గొప్ప ఆలోచన చేసి ప్రజల ముంగిట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి అన్నారు. మండలం లోని కెల్లంపల్లి గ్రామంలో సచివాలయం వద్ద బుధవారం గ్రామ సర్పంచి జమ్ముల గురవయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్‌వీఎల్ హనుమంతరావు మాట్లాడుతూ 45 రోజులు పాటు గ్రామాల్లో ప్రతి సచివాలయం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒంగోలు రిమ్స్ స్పెషలిస్టు వైద్యులు శ్రీదేవి, వెన్నెల మాట్లాడుతూ ఆరోగ్యపరమైన సమ స్యలు గుర్తించి చికిత్స ఎప్పటికప్పుడు ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ అవసరమైన పరీక్షలు చేసి మందులు అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసరావు, సూపర్వైజర్ సుబ్బారావు, హెల్త్ విజి టర్ కన్యాకుమారి, ఏఎన్ఎం ప్రసాద్, రజిత, ఫార్మసిస్ట్ కే యుగంధర్, ల్యాబ్ టెక్నీషి యన్ నాగార్జున, ఏం ఎల్ హెచ్ పి స్వప్న, నందిని, నాగలక్ష్మి, యెహెూషువ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీల నాయకులు బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకోవాలి

విశాలాంధ్ర-దర్శి : రాజకీయ పార్టీలు అన్ని బూత్ లెవల్ ఏజెంట్లును నియమించుకోవాలని దర్శి ఈఆర్ఓ లోకేశ్వరావు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ ఆర్ఓ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తి ఉద్దేశ పూర్వకంగా ఐదుఓట్లు చేర్చిన, తొలగించటానికి దరఖాస్తు చేసిన వాటి పై విచారణ చేయాలని, అవి తప్పు అని తెలితే వారి చర్యలు తీసుకుంటామన్నారు. టీడీపీ వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి బి.జె. పి, వెంకట రవి వైకాపా, కొండారెడ్డి కాంగ్రెస్, పాలేష్ కాంగ్రెస్, రమేష్ బాబు సి. పి. ఐ. హనుమంతరావు సి. పి. ఐ, పాపారావు జనసేన, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రావు, డిప్యూటీ తహసీల్దార్ రవి శంకర్, డిటిలు దేవి ప్రసాద్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

సమ్మె చేస్తున్న ఉద్యోగులు

విశాలాంధ్ర-కనిగిరి : గ్రామీణ తపాలా ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం కనిగిరి సబ్ డివిజన్ తపాలా కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. కేంద్ర పీజేసీఏ పిలుపు మేరకు ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 200 మంది ఉద్యోగులు విధులను బహిష్కరించి ఒకరోజు సమ్మెలో పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించి, ఎనిమిది గంటల పని విధానం అమలు చేసి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, తపాల ఉద్యోగులు ఇప్పటికే దశల వారిగా ఆందోళన చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని చాలీచాలని జీతాలతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతుందన్నారు. 140 సంవత్సరాల చరిత్ర కలిగిన తపాలా శాఖలో ఉద్యోగులకు పెన్షన్ గ్రాట్యుటీ, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ రాష్ట్ర సహాయక కార్యదర్శి కెబీ మీరావలి మాట్లాడుతూ సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12 24 36 సంవత్సరాల సర్వీస్‌కు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాల న్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ గ్రాడ్యుటి రూ.5 లక్షలకు పెంచాలని ఫెయిడ్ లీవ్లను 140 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి కనిగిరి నియోజక వర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసింవలీ, ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూని యన్ ఉద్యోగులు పివి కొండయ్య, షేక్ ఫయాజ్, తిరుపతి రెడ్డి, శ్రీను, శ్రీరాములు, నవీన్, విజయలక్ష్మి తిరుమల, రవనమ్మ, సుజాత, కార్తీక్, వరప్రసాద్, గోపి పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యం

టీడీపీ దీక్షలో కందుల భరోసా

విశాలాంధ్ర-మార్కాపురం :గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగెత్తిపోయారని దీంతో వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణ రెడ్డి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా బుధవారం దీక్షను ప్రారంభించిన కందుల మాట్లాడుతూ తాము అధికారంలోకి

వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పదేపదే చెప్పి ఓట్లు వేయించు కుని గెలిచిన వైసీపీ అక్ర కేసులు పెట్టినంత మాత్రాన టీడీపీ ఉద్య మాలు ఆగవని చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్రంలో, దేశంలో పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు మద్దతిస్తున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిది సం॥రాలు రాష్ట్ర విభజన అనంతరం ఏపీకి ఐదు సంవత్సరాలు ముఖ్య మంత్రిగా సుదీర్ఘ సేవలు అందించిన మహోన్నతమైన నేత చంద్రబాబు అని ప్రజానేతపైనే అక్రమ కేసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒడిగట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ముఖ్య మంత్రి జగన్ తీరును విమర్శించారు. జగన్ నాలుగేళ్ల పాలనలో టీడీపీ నేతలపై అక్రమ కేసులు అరెస్టులు ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలించడం తప్ప అభివృద్ధి ఏమాత్రం లేదని విమర్శించారు. ఇప్పటికైనా చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి భే షరతుగా విడుదల చేయాలని లేనిచో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయించిన : ఎస్ఐ సుబ్బరాజు

విశాలాంధ్ర-కొమరోలు : లా అండ్ ఆర్డర్‌ను పరిరక్షించడమే కాదు ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు పోలీసులు. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం పామూరు వారి పల్లి గ్రామ సమీపంలో ప్రమాదకరంగా మారిన రోడ్డుకు పోలీసులు మరమ్మత్తులు చేసి రోడ్డు ప్రమాదాలు వివరించారు. పామూరువారిపల్లి గ్రామ సమీపంలోని అమరావతి కడప రాష్ట్ర రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడి గత కొద్ది రోజులుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదకరమైన గుంతను దగ్గరుండి మరి స్థానిక గ్రామస్తుల సహాయంతో పూడ్చివేశారు. ఎక్కువగా ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రమాదకరమైన గుంతను పూడ్చి వేసామని కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషిచేసిన కొమరోలు ఎస్ఐ సుబ్బరాజును మరియు పోలీసు సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ప్రసాద్, నారాయణ, నాగేశ్వరరావు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ప్రారంభిస్తారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బుధవారం తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్ర మాన్ని ఇప్పటికే ఇంటింటికి తిరిగి చేపట్టడం జరిగిందని, అనారోగ్య సమస్య లతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పేదలందరికీ మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలోని పేదలందరికీ నాణ్యమైన విద్య, సొంత ఇల్లు, మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇనిమెర్ల గ్రామ సచివాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును బుర్ర మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ద మూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత నెల 30వ తేదీ నుండి పండుగ వాతావరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు సచివాలయాలలో జరుగుతున్నాయన్నారు. వాలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి వైద్య సేవలను అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమన్నారు. ఇంటి వద్దకే వచ్చిన వైద్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగించుకోవాలని ప్రజలను ఆయన కోరారు. ఈ సందర్భంగా అంగనవాడి ఆధ్వర్యంలో శ్రీమం తాలను నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్స్‌ను పరిశీలించి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ భాషా (సెంట్రింగ్ బుజ్జి), మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ భాషా, గట్ల భాస్కర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, డాక్టర్స్, ఏఎన్ఎంలు, ఎంపీటీసీలు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తుందని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ బుధవారం యర్రగొండపాలెంలో ఒడియ రాజుల సామాజిక వర్గం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజా స్వామ్య వాదులు మేధావులు అన్ని వర్గాల వారు జగన్ పాలనపై విసుగు చెందియున్నారన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణ ప్రస్తుతం ప్రజల చేతుల్లోనే ఉందని దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారం, అవాస్తవం అని, రెండున్నరేళ్ళలో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ని సందర్శించకుండా, ఒక్క ఆధారం లేకుండానే ఆరోపణలు చేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అవినీతి చేసినట్లు ఇప్పటివరకు కనీసం ఒక్క ఆధారం కూడా చూపించకుండా 25 రోజులుగా రిమాండు పేరుతో వేధించడం అమానుషమని తెలిపారు. జగన్ తప్పుడు కేసు పెట్టి చంద్రబాబును జైలుకు పంపించారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఎలాంటి తప్పులు జరగలేదని కేంద్రం కూడా ధృవీకరించిందని తెలిపారు. జగన్‌ను ఎందుకు ఓడించాలి? చంద్రబాబును ఎందుకు గెలిపించాలో ప్రజలకు పూర్తి అవగాహ నతో ఉన్నారని తెలిపారు. వైకాపా ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయం తథ్యమని తెదేపా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, టీటీడీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో వెలిగిన శ్రీ సరస్వతి విద్యా కుసుమాలు

జాతీయస్థాయి జట్టులో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్

విశాలాంధ్ర-తాళ్లూరు : జాతీయస్థాయి ఫుట్‌బాల్ జట్టులో స్థానం సంపాదించి మండల కేంద్రమైన తాళ్లూరుకు చెందిన శ్రీ సరస్వతి హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వెలుగుందే సౌలభ్యాన్ని కల్పించారు. అండర్ 15 విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి కేరళలోని పాల కాడ్ జిల్లాలో జరిగిన పోటీలలో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరిచి శ్రీ సరస్వతి హై స్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి జట్టులో చోటు సంపాదించారు. పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి రామాంజనేయులు, తొమ్మిదో తరగతి విద్యార్థి డి అఖిల్ జాతీయస్థాయి ఫుట్బాల్ జట్టులో స్థానం సంపాదించి జాతీయ స్థాయిలో శ్రీ సరస్వతి హై స్కూల్ పేరును నిలిపించేటట్లు చేశారు. జాతీయస్థాయి జట్టులో చోటు సంపాదించిన విద్యార్థులను బుధవారం పాఠ శాల ఆవరణలో శ్రీ సరస్వతీ విద్యా సంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామమూర్తి, పాఠశాల వ్యా యామ ఉపాధ్యాయులు బెజ్జం అశోక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించిన వారిలో ఉన్నారు.

40 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు

రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఉపయోగార్థం 40% సబ్సిడీపై శనగ విత్తనాలు ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఆయన మాటా డుతూ రైతులకు ఒక ఎకరానికి 40 కేజీల వంతున ఐదు ఎకరాలకు మించకుండా ఉన్న రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జె. జె. 11 రకం సెనగ విత్తనాలు క్వింటాకు 8100 రూపాయలు ధర ఉండగా 40 శాతం సబ్సిడీకి గాను 4860 రూపాయలకు రైతులకు అందిం చడం జరుగుతుందని, అదేవిధంగా కాక్-2 రకం క్వింటా ఒక్కింటికి 1450 రూపాయలు ధర పలుకుతుండగా 40% సబ్సిడీపై 8430 రూపాయలకు రైతులకు అందించడం జరుగుతుందని ఈ రెండు రకాలు అందుబాటులో ఉన్నాయని, శనగ విత్తనాలు నాటదలుచుకున్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నెంబర్తో రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుని, నగదు చెల్లించినట్లయితే, నాలుగు రోజుల్లో విత్తనాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని శనగ పంట వేయదల్చుకున్న రైతులు వినియోగించుకుని పంట విస్తీర్ణాన్ని పెంచుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఏవో ప్రసాదరావు

కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న వ్యక్తికి ఉద్యోగం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న యువకునికి ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డి.ఎం. హెచ్.ఓ రాజ్యలక్ష్మిని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కుటుంబానికి అవసరమైన ఆర్థిక సహాయం కూడా అందిస్తామని ఆ యువకునికి భరోసా ఇచ్చారు. కొనకనమిట్ల మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వి. మార్తమ్మకు ఇద్దరు కుమారులు. భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆమె పెద్ద కుమారుడు శ్రీనివాసులు బి.ఎస్.సి. నర్సింగ్ చేశారు. అయితే అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడయిపోయిందని, ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకోవాలని వైద్యులు చెప్పడంతో ఇందుకు అవసరమైన సహాయం చేయాలని ఈ ఏడాది ఏప్రిల్‌లో వైస్సార్ ఈ.బి.సి. నేస్తం కార్యక్రమంలో పాల్గొనటానికి మార్కాపురం వచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడంతో మార్తమ్మ కిడ్నీని వైద్యులు ఆమె కుమారునికి ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు. ప్రస్తుతం కుమారుడు శ్రీనివాస్ కోలుకుంటున్నాడని, ఒక కిడ్నీతోనే ఉంటున్న తాను గతంలో మాదిరిగా శారీరక శ్రమ చేయలేదని, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బుధవారం కలెక్టర్‌ను కలిసి మార్తమ్మ విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చూస్తామని మార్తమ్మకు ధైర్యం చెప్పారు. ఆమె కుమారునికి వైద్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డి.ఎం. హెచ్.ఓ.ను ఆయన ఆదేశించారు. మార్తమ్మ, ఆమె కుమారులు కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు మృతి

గాలెమ్మకు నివాళి అర్పిస్తున్న పీడీ రవికుమార్.

విశాలాంధ్ర-దొనకొండ: వైకేపీ మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.గాలెమ్మ బుధవారం మృతి చెందారు. వైకేపీ కార్యాలయంలో జరుగు సమావేశానికి హాజరైన ఆమె గుండె పోటుకు గురై కుర్చీలోనే కుప్పకూలారు. ఏపీయం వెంకటేశ్వర్లు ఆమెను వెంటనే వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన పీడీ రవికుమార్ గాలెమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏపీయం వెంకటేశ్వర్లు, వైకేపీ సిబ్బంది, మహిళలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని నాలుగో సచివాలయం పరిధిలోని భాష్యం స్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిషన్ లబ్ధిదారులకు మిషన్‌లను, పెరటికోళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగాను ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మొదలు పెట్టారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పెరటి కోళ్ళు, మిషన్ల ద్వారా ఆర్థికంగా ఎదగాలని తెలియజేసారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్ బాబు, ఏపీఎం హనుమంతరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓ మల్లేశ్వరి, సూపర్వైజర్ భారతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నలభై లక్షల సీ.సీ రోడ్డు నలభై రోజుల్లోనే పోయింది

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో హైస్కూల్ నుండి జాతీయ రహదారి వరకు గల ప్రధాన రహదారిని పాక్షికంగా సిమెంట్ రోడ్డుగా నిర్మించి నలభై రోజులు పూర్తి కాక ముందే ధ్వంసం అవుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందని ఆ గ్రామ మాజీ సర్పంచ్ మరియు సర్పంచుల సంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీర భద్రాచారి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఒంగోలులో సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వివిధ పద్దుల క్రింద సుమారు నలభై లక్షల రూపా యలు అంచనాతో పూర్తిచేసిన సిమెంట్ రోడ్డు నిర్మాణం ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, పర్సెంటేజీల కక్కుర్తితో, గుత్తేదారు స్వార్థానికి ప్రజాధనం

వృధా అవుతుందన్నారు. సాంకేతిక నిభందనలు పాటించనందున, పర్యవేక్షణ లోపంతో నేడు చిన్నపాటి వర్షాని కే రోడ్డు పై చిప్స్ బయటపడిన తీరు ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రధానరహదారికి సైడ్ కాల్వలు లేకుండా, నిర్మాణం తర్వాత క్యూరింగ్ నిర్వహించకుండా, రోడ్ సైడ్ మట్టి బర్మ్ కూడా వేయకుండా అత్యంత నాసిరకంగా నిర్మాణం జరిగిందన్నారు. స్థానికంగా బాధ్యులైన ఇంజనీరింగ్ ఏ ఈ, డి ఈ, స్థాయి అధికారులు కనీసం పర్యవేక్షణ లేదన్నారు. శాశ్వత ప్రజా ప్రయోజనం కోసం లక్షలాది రూపాయలు ప్రజాధనం వృథాకు కారణం పై దర్యాప్తు జరిపించాలని జిల్లా కలెక్టర్ మరియు యస్.ఈ పంచాయితీరాజ్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారికి పిర్యాదు చేసినట్లు వీరభద్రా చారి తెలిపారు.

నేడు పెదఅలవలపాడులో

ఆరోగ్య సురక్ష క్యాంపు

విశాలాంధ్ర-పీసీపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య సురక్ష క్యాంపు మండలంలోని పెద అలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని తహసిల్దార్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేజ్ క్లినిక్ స్థాయిలో ఏర్పాటుచేసిన ఆరోగ్య సురక్ష క్యాంపులకు ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు ఇద్దరు పీహెచ్సీ వైద్యులు వీరితోపాటు కంటి వైద్యులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వేలకు వేలు ఖర్చుపెట్టి సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవలసిన అవసరం లేకుండా మీ గ్రామాల్లోనే సురక్ష క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గత వారం రోజుల నుండి ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించి వారికి ఏ రోజు ఎక్కడ క్యాంపు జరుగుతుందో స్పష్టంగా వివరిస్తూ టోకెన్లు జారీ చేయడం జరిగిందన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్కరేనని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సలనూతల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు 95% సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో మరల జగనన్న సీఎంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అందరు బాగున్నారా అంటూ ఆప్యాయతగా పలకరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. సందర్భంగా గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఇంటి యజమానులకు సంక్షేమ పథకాల కరపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి ఎంపీపీ ఎం మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు మండల వైకాపా కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఉన్నం శ్రీనివాసులు సచివాలయ కన్వీనర్ సోర్వాయర్ పెద వెంకట్రెడ్డి ముప్వా వెంకటేశ్వర్‌రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల కళలు సాకారం చేయాలి

యువనేత, పట్టణ ఉప సర్పంచ్ యాదాల, సాన.

విశాలాంధ్ర-పామూరు : మంచి చదువులు చదువుకొని ఉన్న స్థాయికి చేరుకున్నప్పుడే తల్లిదండ్రుల కళలు సాకారం అవుతాయని వైసీపీ యువనేత, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, నియోజక వర్గ వైసీపీ నాయకులు సానా రమణారెడ్డి లు అన్నారు. గురువారం స్థానిక వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు ప్రిన్సిపాల్ మూర్తి మహా లక్ష్మయ్య అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సాయి కిరణ్, రమణారెడ్డిలు మాట్లాడుతూ పెద్దల సహకారంతో ఉపాధ్యాయుల సూచనలతో మంచి చదువులలో రాణించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఇష్టముతో చదివితే విజయాలు సొంతమవుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగించుకొని ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, సెక్రటరీ బండి భాస్కరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మేనీ ఫెస్టోలో పొందుపరిచిన హామీలతో పాటు ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం హనుమంతునిపాడు మండల పరిధిలోని మహమ్మదాపురం పంచాయతీ నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్చార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, వైస్ ఎంపీపీ శోభ, ఆదినారాయణరెడ్డి మరియు తదితర మహమ్మదాపురం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నకిలీ డాక్యుమెంట్లతో భూకబ్జాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నకిలీ డాక్యుమెంట్లతో భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు నమోదైన కేసులో రెండు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కేసుపై దర్యాప్తు కోసం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ నియమించారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులు బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబరులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కేసులో స్వాధీనం చేసుకున్న స్టాంపు పేపర్లు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, జనన-మరణ ధృవీకరణ పత్రాల వాస్తవికతను (జెన్యూనిటీ) పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సంబంధిత శాఖ నుంచే స్టాంపు పేపర్లు సరఫరా అయ్యాయా?, రిజిస్ట్రేషన్ పత్రాలలో ఉన్న సర్వే నెంబర్లు వాటి వాస్తవికతను పరిశీలించాలని చెప్పారు.

ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, జిల్లా రిజిస్ట్రార్ .. ఒంగోలు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఈ అవినీతితో సంబంధం ఉన్న వారందరినీ రెండు వారాలలోగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నకిలీ స్టాంపు పేపర్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, జనన-మరణ ధృవీకరణ డాక్యుమెంట్లు ద్వారా నష్టపోయిన బాధితులు కూడా తమ వివరాలను పోలీసులు దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ డి.ఐ.జి. లత, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, దర్శి డి.ఎస్.పి. అశోక్ వర్ధన్, ఒంగోలు తహశీల్దార్ మురళి, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ సి.ఐ. భాస్కర రెడ్డి, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీరయ్య చౌదరి ఆమరణ నిరాహార దీక్ష

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి చదలవాడలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష బుధవారం మూడో రోజు కొనసాగింది. దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న మాజీ మంత్రి ఆలపాటి రాజా, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బిఎం విజయ్ కుమార్ వీరయ్య చౌదరి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ ప్రభుత్వం తెలుగుదేశం నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుం దన్నారు. అనంతరం దీక్షా శిబిరం వద్ద బాబుతో నేను పైలాన్ వద్ద సంతకాలు చేపట్టారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్,గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్ వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ఒక్కరోజు సమ్మె

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రములో తపాలా ఉద్యోగులు ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. కేంద్ర గ్రామీణ తపాలా ఉద్యోగుల పిలుపుమేరకు ఒక్కరోజు సమ్మెలో భాగంగా తిపురాంతకం తపాలా కార్యాలయం వద్ద తపాలా శాఖా ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీవీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తపాలా ఉద్యోగుల సహాయక కార్యదర్శి మీరావలి మాట్లాడుతూ జీడియస్ లను సివిల్ సర్వెంట్లుగా గుర్తించాలని అయన డిమాండ్ చేశారు. 12,24,36 సంత్సరాలు సర్వీస్ వున్న ఉద్యోగులకు సీనియారిటీ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాడ్యుటీ 5 లక్షల రూపాయలకు పెంచాలని అన్నారు.సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ ప్రభుత్వం మొండివైఖరి విడనాడి తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించక పోతే సమ్మె ఉధృతి చేస్తామని దీనికి సీపీఐ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, కోటయ్య,అంకయ్య,దివ్య వాణి, లిఖిత మరికొందరు మండల తపాలా ఉద్యోగులు వున్నారు.

జగన్ పన్నిన కుట్రను-బాబు జయిస్తారు. ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన కుట్రలను జయించి బయటికి వస్తారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. స్కిల్ డెవలప్మెంట్లో అవినీతి అంటూ నేరారోపణ చేయించి, అధికార మదంతో, దురహంకారి జగన్, చంద్రబాబునాయుడును సి.ఐ.డి.తో అక్రమంగా అరెస్టు చేయించి, పిచ్చి జగన్ తన కుట్ర రాజకీయాన్ని చాటుకున్నారని ముత్తుముల ఆరోపించారు. మేము సైతం బాబు కోసం రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకుల ఆధ్వర్యంలో 22వ రోజు కొనసాగిస్తున్న దీక్షలో అశోక్‌రెడ్డి పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు, ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు,క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, తెలుగు మహిళా నేతలు, బూత్ ఇంచార్జ్‌లు, టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థిక - సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంట ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అద్వరంలో రాజంపల్లి గ్రామంలో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎస్ కే కరీమా మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పై జరుగుతున్న మోసల గురించి లబ్దిదారులకు వివరించారు. బ్యాంక్‌లో మొబైల్ మరియు ఇంటర్ నెట్ బ్యాంకింగ్, ఈ ఫిక్సింగ్ డిపాజిట్లు, డిజి ఖాతా గురించి మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఇస్తున్న వ్యవసాయ లోన్లు,హౌసింగ్ లోన్లు, సీనియర్ సిటిజన్ డిపాజిట్లు, డ్వాక్రా మహిళలకు ఇస్తున్న రుణాల వడ్డీ రేట్లు గురించి ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ అనిల్ కుమార్, క్యాషియర్ సాయి తేజస్విని,బ్యాంక్ సిబ్బంది హరి నారాయణ, హర్షవర్ధన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బైరవకోనను సందర్శించిన గురుసదన్ ట్రస్ట్ చైర్మన్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గురుసదన్ ట్రస్ట్ చైర్మన్ సీతా రామాంజనేయ ప్రసాద్ స్వామీజీ మంగళవారం బైరవకోనను సందర్శించి శ్రీ భైరవేశ్వర స్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రావు, రవి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు నాగయ్య మృతి

విశాలాంధ్ర-దొనకొండ: వైసీపీ నాయకుడు, పెదన్నపాలెం సర్పంచ్ మిండాల మంగమ్మ భర్త నాగయ్య (48) బుధవారం మృతి చెందారు. ఆయన ఇటీవల కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మండల వైసీపీ నాయకులు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఎంపీపీ తెలిపారు. నాగయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వరి పైరులో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని తురిమెళ్ళ గ్రామములో బుధవారం వరి పైరులో వై.ఎస్.ఆర్. పొలంబడి కార్యక్రమంలో రైతులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించటం జరిగినది. రైతులకు 5 శాతం వేపగింజల కషాయం తయారు చేయు విధానం గురించి. రైతులకు శిక్షణ ఇవ్వటం జరిగినది. దీని ద్వారా ఆకుముడత పురుగు, కొండతులుసు పురుగులను గ్రుడ్డు దశ నుంచే నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి దుంగ స్వరూప తెలిపారు. వరి పైరును పరిశీలించి కొంతమేర ఆకుముడత పురుగు గమనించటం జరిగింది. నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 ఎంఎల్ వేపనూనె 5 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో కంభం మండల వ్యవసాయ అధికారిణి దుంగ.స్వరూప, ఏఈఓ హెచ్ పాపా రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

బొత్స సత్యనారాయణని కలిసిన కదిరి పార్థసారధి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారా యణని విజయవాడలోని అయన నివాసంలో సిఎస్ పురం కదిరి బాబు రావు విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కదిరి పార్థసారధి బుధవారం కలిశారు. కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల ఇంజి నీర్ ఎన్.శ్రీనివాసరావు, ప్రముఖ లాయర్ యం.కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్పు పరికరాల వాడుకలో మెలకువలు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : డ్రిప్పు పరికరాల వాడుకలో మెలు కువలు పాటించాలని ఉద్యానవన అధికారి రవి అన్నారు. మండలం లోని ఉమా మహేశ్వరపురం గ్రామ ంలో బుధవారం మైక్రో ఇరిగేషన్ ఆధ్వర్యంలో డ్రిప్పు పరికరాల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి మాట్లాడుతూ డ్రిప్పు ద్వారా మొక్కలకు అందించే పోషకాలు నేరుగా మొక్కలకు చేరి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సరైన యాజ మాన్య పద్ధతులు పాటిస్తే రైతులు సాగు ఖర్చు తగ్గించుకొని నికర ఆదాయం పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మైక్రో ఇరిగేషన్ అధికారిని అమృత వర్షిని, వీఎఏ డి రాము, నేటాఫిమ్, రైతులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని విప్పగుంట సచివాలయం నందు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మండల వైస్సార్ సీపీ మండల కన్వీ నర్ బాలకోటిరెడ్డి జెసిఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి సందర్శి ంచారు. స్కూల్‌లో హైస్కూల్ ఆవరణలో ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన చిన్నారుల పౌష్టికాహార ఆహార క్యాంటీన్లు చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ అధికారి రమాదేవీ, ఎంపీడీఓ కల్పన, సర్పంచ్ చొప్పర జ్యోతి మహేంద్ర అంగన్‌వాడీ వర్కర్లు సచివాలయ సిబ్బంది గ్రామ నాయ కులు ముప్పా కోటిబాబు, దావులూరి మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆగిన అభిమాని గుండె

విశాలాంధ్ర-దర్శి : నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ పొడిగించడంతో ఆందోళన చెంది మంగళవారం సాయంత్రం దర్శి పట్టణంలోని నివసిస్తున్న తురుమెల్ల పరిశుద్ధరావు (48) తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతి చెందారు. జరిగింది. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. కార్యక్రమంలో దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు యాదగిరి వాసు, జూపల్లి కోటేశ్వరరావు. నారప శెట్టి మధు. గర్నిపూడి స్టీవెన్. ఇత్తడి దినకర్ రామయ్యఉప్పు వెంకటేశ్వర్లు. కల్లూరి సుబ్బు. మరియు టీడీపీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

దళిత ఆదివాసి మేనిఫెస్టో జిల్లా స్థాయి సదస్సును

విశాలాంధ్ర-ముండ్లమూర : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సంవత్సరంలో జరగనున్న ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు ఆయా పార్టీల నుండి మేనిఫెస్టో అమలు చేస్తున్నందున దళిత ఆదివాసి మేనిఫెస్టో జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని దళిత బహుజన సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకటరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముండ్లమూరులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 23% పైగా జనాభా కలిగిన ఎస్సీ ఎస్టీలు ప్రజలు ఉన్నారన్నారు. వివిధ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు వీరికి సమాజంలోని మిగిలిన ప్రజలకు మధ్య అభివృద్ధిలో ఉన్న అవాంతరాలను వాటి పరిష్కారం కొరకు నిర్దిష్టమైన ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బహుజనుల సంక్షేమం అభివృద్ధి, హక్కుల కోసం పనిచేస్తున్న వ్యక్తులు, సంఘాలు, సంస్థలు ఈ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేద్దాం అన్నారు. ఈ నెల 5వ తేదీన ఒంగోలులోని ప్రెస్ క్లబ్ నందు దళిత ఆదివాసి మేనిఫెస్టో పై చర్చించేందుకు ముండ్లమూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి అన్ని రాజకీయ పార్టీలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ వస్తారని తెలిపారు.

5 నుంచి శనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-కొమరోలు : 2023-24 సంవత్సరం రబీ సీజన్‌కి సంబంధించి సబ్సిడీ పై అందించు శనగ విత్తనాలు పంపిణి రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఈ నెల 5 నుండి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో జరుగుతుందని ఏఓ కె శ్రీజశ్రీ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం కొమరోలు మండలానికి 2000 క్వింటాళ్ళ జేజీ-11 రకం,1300 క్వింటాళ్ళ కెఎకె-2 రకం శనగ విత్తనాలు ఇవ్వడం జరిగింది. జేజీ -11 రకం (1 క్వింటా) పూర్తి ధర రూ.8100/-, సబ్సిడీ (40%) రూ.3240,రైతు చెల్లించవలసిన మొత్తం రూ.4860/-. కెఎకె-2 రకం (1 క్వింటా)పూర్తి ధర రూ.14050/-, సబ్సిడీ (40%) రూ.5620,రైతు చెల్లించవలసిన మొత్తం రూ.8430/-. ఈ సంవత్సరం 40% సబ్సిడీ ఇవ్వండి జరుగుతుంది అదేవిదంగా ఎకరాకి 40 కేజీల విత్తనాలు ఇవ్వడం జరుగుతుంది అని, శనగ పంట వేసే రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తీసుకొని మీ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత వాటికీ సంబంధించిన మొత్తం డబ్బులు గ్రామ వ్యవసాయ సహాయకులకి చెల్లించిన యెడల 2-3 రోజుల్లో విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో తీసుకోవచ్చునని మండల వ్యవసాయధికారి కె. రాజశ్రీ తెలిపారు.